<u>**Activities on WEC Platform- 2020-21**</u>

## 1. SAY NO TO DRUGS

**The women empowerment cell along with Political Science department has conducted a program SAY NO TO DRUGS on 30.10.2021 in mini conference hall.**






# యువత.. పెడదారి పట్టొద్దు

**మాచవరం, న్యూస్‌టుడే :** విద్యార్థులు ప్రతిభను మెరుగుపరుచుకుని అత్యున్నత స్థానాలకు చేరుకోవాలని నగర మొదటి అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ టి.వి.ఎస్.ఎస్.ప్రకాష్ అన్నారు. మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సహకారంతో శనివారం 'మాదక ద్రవ్యాల నిర్మూలన'పై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువత పెడ దారిన పడకుండా, మాదక ద్రవ్యాల వైపు మళ్లకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. మానసిక వైద్యుడు డాక్టర్ ఆర్.కె.అయోధ్య మాట్లాడుతూ.. మెదడు, జ్ఞాపకశక్తి, శరీరం, మనసుపై మాదక ద్రవ్యాల ప్రభావం ఎలా పడుతుందో వివరించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి రియూ సుల్తానా, న్యాయవాది పి.రాము, డ్రగ్ కంట్రోల్ అధికారి అనిల్‌కుమార్, లీగల్ సర్వీసు అధికారి జయకుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రాజనీతి శాస్త్రం విభాగాధిపడి బాలసుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. డాక్టర్ ఎం.పద్మనాభం, డాక్టర్ శుభ, పి.శైలజ, ఎ.రోస లిండ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న మేజిస్ట్రేట్ ప్రకాష్